జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
ఖమ్మం
సోమవారం | 27 | జులై | 2026 ◆ పేజీలు : 4

# ఎన్‌ఓసీ నిబంధనలకు తూట్లు..!



- విలువైన భూమి కావడంతో బఫర్ జోన్‌లోనే ఇండ్ల నిర్మాణాలు
- నిర్మాణాల్లో మున్సిపాలిటీ నిబంధనలకు సైతం తిలోదకాలు

**ఖమ్మం రూరల్ ప్రజా జ్యోతి :** ఎదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని 27వ వార్డులో ఎన్‌ఓసీ నిబంధనలను ఉల్లంఘిస్తూ ఆక్రమిత స్థలంలో ఇండ్ల నిర్మాణాలు కొనసాగుతున్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ వ్యవహారం ప్రస్తుతం స్థానికంగా చర్చనీయాంశంగా మారింది.తాళ్లేసి తండాకు చెందిన ఓ భూ యజమాని తన భూమిలో ఉన్న పంట కాలువకు సంబంధించి ఇరిగేషన్ శాఖ నుంచి ఎన్‌ఓసీ పొందినట్లు సమాచారం. అయితే ఎన్‌ఓసీ నిబంధనల ప్రకారం పంట కాలువ నుంచి ఆరు అడుగుల మేర బఫర్ జోన్‌ను తప్పనిసరిగా ఖాళీగా ఉంచాల్సి ఉంటుంది. కానీ భూమి విలువ అధికంగా ఉండటంతో ఆ నిబంధనలను పట్టించుకోకుండా ఓ బిల్డర్ బఫర్ జోన్‌ను సైతం ఆక్రమించి ఇండ్ల నిర్మాణాలు చేపడుతున్నట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. అలాగే మున్సిపాలిటీ ఇచ్చిన అనుమతుల ప్రకారం నిర్మాణాలు జరగడం లేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి. నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు జరుగుతున్నప్పటికీ సంబంధిత అధికారులు ఇప్పటివరకుస్పందించకపోవడంపై పలువురు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలన చేపట్టి, వాస్తవాలను నిర్ధారించి అక్రమాలు జరిగి ఉంటే తగిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

## నేటి ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన కాంగ్రెస్ నాయకులు



**మధిర, ప్రజాజ్యోతి** తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క నేటి మధిర మండలం పర్యటన ఏర్పాట్లను మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పారుపల్లి విజయ్ కుమార్ మధిర పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తలుపుల వెంకటేశ్వర్లు సంయుక్తంగా పరిశీలించారు. ఈ సందర్భంగా హరే కృష్ణ మూమెంట్ చారిటబుల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మధిర మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన అధునాతన కిచెన్ వద్ద జరుగుతున్న ఏర్పాట్లను పరిశీలించి, అధికారులకు మరియు నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. అనంతరం మాటూరుపేట గ్రామం లో నిర్వహించనున్న బి.ఎల్.ఏ.ల సమావేశం సభా స్థలాన్ని సందర్శించి ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు. నేటి ఉప ముఖ్యమంత్రి పర్యటన విజయవంతం కావడానికి అన్ని ఏర్పాట్లను పకడ్బందీగా పూర్తి చేయాలని పార్టీ నాయకులు,కార్యకర్తలు సమన్వయంతో పని చేయాలని వారు సూచించారు. అలాగే బి.ఎల్.ఏ.లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## క్షేత్ర- రెండవ బ్రోచర్ ఘనంగా ఆవిష్కరణ



- ఖమ్మంలో ఇండో క్వాతర్,శ్రీ జయ విలాసిని డెవలపర్స్ కొత్త అధ్యాయం

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** ఖమ్మం నగరానికి సమీపంలోని తనికెళ్ల గ్రామంలో, కలెక్టరేట్‌కు చేరువలో ఉన్న ఇండో క్వాతర్ మరియు శ్రీ జయ విలాసిని డెవలపర్స్ సంయుక్త ఆధ్వర్యంలో క్షేత్ర–రెండవ బ్రోచర్ లాంచింగ్ కార్యక్రమం ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమానికి ఇండో క్వాతర్ వ్యవస్థాపకులు పోలిశెట్టి గిరి, శ్రీ జయ విలాసిని డెవలపర్స్ వ్యవస్థాపకులు కుంచపు రాంబాబు ముఖ్య అతిథులుగా హాజరై బ్రోచర్‌ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఇండో క్వాతర్ ప్రాజెక్టులను శ్రీ జయ విలాసిని డెవలపర్స్ టేక్ఓవర్ చేయడం ద్వారా రెండు సంస్థలు కలిసి ఖమ్మం రియల్ ఎస్టేట్ రంగంలో నూతన ప్రమాణాలను నెలకొల్పేలా ముందుకు సాగుతున్నాయని తెలిపారు.అత్యుత్తమ మౌలిక సదుపాయాలు,ప్రణాళికాబద్ధమైన అభివృద్ధి, నాణ్యమైన నిర్మాణంతో పాటు సామాన్యులకు అందుబాటు ధరల్లో ప్లాట్లను అందించడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు.ఖమ్మం అభివృద్ధికి తోడ్పడే విధంగా వినూత్న ప్రాజెక్టులతో ముందుకు
వస్తామని,వినియోగదారుల విశ్వాసాన్ని నిలబెట్టేలా సేవలందిస్తామని సంస్థ ప్రతినిధులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇండో క్వాతర్ మరియు శ్రీ జయ విలాసిని డెవలపర్స్ డైరెక్టర్లు, మార్కెటింగ్ మేనేజర్లు, కస్టమర్లు,తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## స్నిగ్ధారెడ్డి బాలసాహిత్య పురస్కారాన్ని అందుకున్న పోతురాజు




**సత్తుపల్లి జూలై 26 (ప్రజాజ్యోతి)** తెలుగు సాహితీ వనం తొమ్మిదవ వార్షిక మహోత్సవం సందర్భంగా,హైదరాబాదు రవీంద్రభారతిలో ఆదివారం జరిగిన కార్యక్రమంలో స్నిగ్ధారెడ్డి బాల సాహిత్య పురస్కారాన్ని సత్తుపల్లి బాల సాహిత్య రచయిత ఆవుల పోతురాజు స్వీకరించారు. తెలుగు సాహితీ వనం నిర్వాహకులు శాంతి కృష్ణ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో,ప్రముఖ సాహితీవేత్తలు డాక్టర్ ఏనుగు నరసింహారెడ్డి,డాక్టర్ అంపశయ్య నవీన్, డాక్టర్ పెద్దింటి అశోక్ కుమార్ తదితరుల సమక్షంలో ఈ పురస్కారాన్ని నిర్వాహకులు అందచేశారు. పేద కుటుంబంలో జన్మించి చదువుతో పాటు బాల సాహిత్యంలో పోతురాజు చేస్తున్న కృషికి అతిథులు ప్రశంసలు అందచేశారు.

పన్నెండు వేల రూపాయల సహాయం నిరుపేద వర్గానికి చెందిన పోతురాజు చదువు నిమిత్తం వేదిక నుండి పన్నెండు వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అతిధులు అందచేశారు. పోతురాజు ప్రతిభను గుర్తించి సాహిత్య రచనకు ప్రోత్సహించిన తెలుగు ఉపాధ్యాయిని రమాదేవి వెంకటాచార్యులును ఈ సందర్భంగా అభినందించారు. అభినందనల వెల్లు వ రవీంద్రభారతిలో ఆవుల పోతురాజు స్నిగ్ధారెడ్డి సాహిత్య పురస్కారాన్ని స్వీకరించిన సందర్భంగా సత్తుపల్లిలోని పలు సంస్థలు ప్రముఖులు ప్రశంసలు అందచేసారు.సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ రాగమయి,ఆషా స్వచ్ఛం దసంస్థ డైరెక్టర్ డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్, గార్లపాటి–బొల్లేపల్లి ట్రస్ట్ నిర్వాహకులు రామకృష్ణ, మధుసూదన రాజు, సృజన నిర్వాహకులు వాసు, ఆడమ్స్ ,నాగేశ్వరరావు, అయ్యదేవర శేషగిరి, మాదిరాజు మాలతి, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘ నాయకులు కేశవ రెడ్డి, ప్రకాశరావు, రామిశెట్టి సుబ్బారావు, డి.కృష్ణయ్య, నర్సయ్య, బూరుగు దాసు తదితరులు ప్రశంసలు అందచేసిన వారిలో ఉన్నారు.

## కామేపల్లి సర్పంచ్ ల సంఘం అధ్యక్షుడిగా ఇట్టశ్రీనివాస్



**కామేపల్లి ప్రజాజ్యోతి జులై 26** కామేపల్లి మండలం కొత్త లింగాల ధనలక్ష్మి ఫంక్షన్ హాల్ నందు ఇల్లందు శాసనసభ్యులు శ్రీకోరం కనకయ్య గారి ఆశీస్సులతో మరియు తెలంగాణ రాష్ట్ర అగ్రికల్చర్ కమిషన్ డైరెక్టర్ శ్రీ రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి గారి సూచనలతో సర్పంచ్లందరూ సమావేశమై కామేపల్లి మండల సర్పంచ్ల సంఘం అధ్యక్షులుగా ఇట్టా శ్రీనివాసును ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది మరియు గరిడేపల్లి సర్పంచ్ ధారావత్ కంసేలిను ఉపాధ్యక్షులుగా ఎన్నుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో కామేపల్లి మండలంలోని సర్పంచ్లందరూ పాల్గొనడం జరిగింది.

## అమరులైన కార్గిల్ వీర జవాన్ లకు ఘన నివాళులు

- సయ్యద్ మోహినుద్దీన్ బీజేపీ మైనారిటీ నాయకులు



**నేలకొండపల్లి, జులై 26 ప్రజా జ్యోతి :** కార్గిల్ యుద్ధంలో అమరులైన జవాన్లకు నివాళులర్పిస్తున్నట్లు బీజేపీ మైనారిటీ జిల్లా నాయకులు సయ్యద్ మోహినుద్దీన్ పేర్కొన్నారు మండల కేంద్రంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన... మాట్లాడుతూ.. భారత సైన్యం యొక్క ధైర్యసాహసాలు, త్యాగానికి ఇది ప్రతీక కార్గిల్ దివస్ 1999లో లడఖ్ లోని కార్గిల్, ద్రాస్ సెక్టార్లలో భారత భూభాగాన్ని అక్రమంగా ఆక్రమించిన పాకిస్తాన్ సైనికులను మరియు తీవ్రవాదులను వెనక్కి తరిమికొట్టడానికి భారత సైన్యం 'ఆపరేషన్ విజయ్' ప్రారంభించింది అని,మే 1999లో ప్రారంభమైన ఈ యుద్ధం దాదాపు 60 రోజుల పాటు కొనసాగింది. జూలై 26, 1999న భారత సైన్యం పాకిస్తాన్ బలగాలను పూర్తిగా తరిమేసి, కార్గిల్ శిఖరాలపై మన త్రివర్ణ పతాకాన్ని తిరిగి ఎగురవేసింది అన్నారు ఈ యుద్ధంలో దాదాపు 527 మందికి పైగా భారత సైనికులు దేశ రక్షణ కోసం తమ ప్రాణాలను అర్పించారని,దేశం కోసం పోరాడి అమరులైన ఆ వీర జవాన్ల త్యాగాలను స్మరించుకోవడానికి ప్రతీ సంవత్సరం జులై 26 న నివాళులు అర్పిస్తారని కార్గిల్ విజయ్ దివస్ సందర్భంగా ఢిల్లీలోని నేషనల్ వార్ మెమోరియల్ వద్ద, అలాగే ద్రాస్‌లోని 'కార్గిల్ వార్ మెమోరియల్' వద్ద ప్రధానమంత్రి, రక్షణ మంత్రి మరియు సైనిక దళాల అధిపతులు అమరవీరులకు అంజలి ఘటిస్తారని,భారతమాత రక్షణ కోసం పోరాడిన మన సైనికుల దేశభక్తిని, శౌర్యాన్ని ప్రతి ఒక్కరికీ గుర్తుచేసే పవిత్రమైన రోజు ఇదిఅన్నారు.

## దుద్దెపూడి గ్రామంలో దశ దిన కర్మకు హాజరై చిత్రపటానికి నివాళులు అర్పించిన మట్టా



**వేంసూరు జులై 26 ప్రజాజ్యోతి** వేంసూర్ మండలం లో దిద్దూపూడి గ్రామానికి చెందిన నేరెళ్ళ కృష్ణయ్య దశదినకర్మకు రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మట్టా దయానంద్ విజయకుమార్ హాజరై చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు ఈ సందర్భంగా , వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసారు విజయ్ కుమార్ గారు ఈ కార్యక్రమంలో వేంసూరు మండలం కాంగ్రెస్ నాయుకులు,గ్రామ నాయుకులు,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు

# జాతర ను తలపించిన చెరువు..!

- టన్నుల చేపలు...పరులు పాలు. చేపల వేటలో పాల్గొన్న వందల మంది.





**నేలకొండపల్లి, జులై 26 ప్రజా జ్యోతి:** ఖమ్మం జిల్లా,నేలకొండపల్లి మండలం లోని బైరవునిపల్లి ఊర చెరువు లో చేపల లూటీ లో వందల మంది పాల్గొన్నారు. దాదాపు 20 టన్నుల కు పైగా చేపలు పరులు పాలైనట్లు సోసైటీ సభ్యులు వాపోతున్నారు. ఊర చెరువు మత్స్య పారిశ్రామిక సహకార సంఘం సభ్యుల మధ్య పంచాయతీ తో శని వారం చేపల లూటీ జరిగింది. విషయం తెలుసుకున్న పరిసర ప్రాంతాల కు చెందిన ప్రజలు ఆది వారం చెరువు లో పడ్డారు. మండలం లోని ఆజయతండా, చెరువుమాధారం, బైరవునిపల్లి, నాచేపల్లి, కొత్తూరు, నేలకొండపల్లి, మంగాపురంతండా తదితర . ప్రాంతాల కు చెందిన వందల మంది చెరువులో చేపల వేట కు దిగారు.. దాదాపు 20 టన్నుల కు పైగా చేపలు దొరికినట్లు పలువురు తెలిపారు. జనంతో చెరువు కట్ట, చెరువు లో వేట తో జాతరను తలపించింది. ఒక్కో చేప దాదాపు 5 కిలోల నుంచి 7 కిలోల వరకు పైగా సైజు ఉన్నాయి. కిలో రూ.100 నుంచి 120 వరకు విక్రయించారు. చెరువు కు ప్రభుత్వం ఉచితంగా చేపలు అందించారు. చేపల లూటీ విషయంలో రెండు వర్గాలు కూడ మిన్ను కుండిపోయారు. చెరువు లో సభ్యులై ఉండి...సంఘంలో ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రజాప్రతినిధులు కూడ కొను గోలు చేసుకోవటం కొసమెరుపు.

## మతిస్థిమితం లేక... ట్రాన్స్ ఫార్మర్ పట్టుకున్న యువకుడు

- స్థానికుల చొరవతో తీవ్ర గాయాలతో బయటపడ్డ వైనం



**నేలకొండపల్లి, జులై 26 ప్రజా జ్యోతి:** మతిస్థిమితం లేని ఓ యువకుడు హల్చల్ చేశాడు... జనం చూస్తుండుగానే... విద్యుత్ ట్రాన్సఫార్మర్ ను పట్టు కున్నాడు... స్థానికుల స్పందన తో తీవ్ర గాయాలతో బయటపడ్డాడు. వివరాలు ఇలా ఉన్నాయి. ఖమ్మం జిల్లా, నేలకొండపల్లి మండలం లోని మంగాపురంతండా కు చెందిన నాగేశ్వరరావు అనే యువకుడు ఇటీవల మతిస్థిమితం లేకపోవటంతో ప్రమాదకరమైన పనులు చేస్తున్నారు. ఆదివారం పట్టపగలు అందరూ చూస్తుండుగానే...పరుగులు పెడుతూ హల్ చల్ చేసి...నేరుగా విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ ను పట్టుకున్నాడు. విద్యుత్ షాక్ తో కేకలు వేయటంతో స్థానికులు ఘటన ను చూసి వెంటనే కర్రలు, చీపుర్లు ఇతరత్రా వస్తువులతో కొట్టి అతని ని ట్రాన్స్ఫార్మర్ నుంచి విడదీశారు. అప్పటికే చేతులు కాలాయి...తీవ్ర రక్తస్రావం కావటంతో స్థానికులు 108 కు సమాచారం అందించారు. ఘటనా స్థలంలో ప్రధమ చికిత్స చేసి మెరుగైన వైద్యం కోసం ఖమ్మం తరలించారు. కాగా మతిస్థిమితం లేక...అవసరమైన మందులు అందక...ఆదరించే వారు లేక... ప్రతీ నెలలో ఇలాంటి ప్రమాదకర పనులు చేస్తూ హల్ చల్ చేస్తున్నాడని.:. ఎవరైనా స్వచ్ఛంధ సంస్థలు స్పందించి అతనికి ఎవరైనా సహాయం చేయాలని స్థానికులు కోరుతున్నారు.

## గ్రామం నుంచి అంతరిక్షం వరకు

- మోర్తాలా నరేంద్రరెడ్డికి బీఆర్ఎస్ నాయకుల అభినందనలు

**ముదిగొండ జూలై 26(ప్రజా జ్యోతి )** విక్రమ్-1 రాకెట్ ప్రయోగంలో కీలక పాత్ర పోషించిన ముదిగొండ మండలం మాధాపురం గ్రామానికి చెందిన మోర్తాలా నరేంద్రరెడ్డి ని బిఆర్ఎస్ ముదిగొండ మండల నాయకులు అభినందించారు.గ్రామీణ ప్రాంతం నుంచి ఎదిగి దేశ అంతరిక్ష రంగంలో తన ప్రతిభను చాటిన నరేంద్రరెడ్డి సేవలు, కృషి, పట్టుదల యువతకు ఆదర్శంగా నిలుస్తాయని నాయకులు కొనియాడారు.

♦ గర్వకారణం - జిల్లాకే

గర్వం

అంతరిక్ష పరిశోధనల రంగంలో భారతదేశానికి మరింత గౌరవం తీసుకువచ్చే విధంగా విక్రమ్-1 ప్రయోగం విజయవంతం కావడం హర్షణీయమని వారు పేర్కొన్నారు. ఈ ప్రతిష్ఠాత్మక ప్రయోగంలో నరేంద్రరెడ్డి భాగస్వామ్యం కావడం ముదిగొండ మండలానికే కాకుండా మొత్తం జిల్లాకు గర్వకారణమని అభిప్రాయపడ్డారు. ఆయన సాధించిన ఈ విజయం తెలంగాణ యువతకు స్ఫూర్తిదాయకమని, మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు.

♦ శాలువాతో సత్కారం



ఈ సందర్భంగా నాయకులు మోర్తాలా నరేంద్రరెడ్డిని శాలువాతో సత్కరించి, పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. గ్రామీణ నేపథ్యంతో వచ్చిన ఒక యువకుడు అంతరిక్ష సాంకేతిక రంగంలో తనదైన ముద్ర వేయడం గొప్ప విషయమని, ఆయన కృషి మరెందరికో మార్గదర్శకమవుతుందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ముదిగొండ మండల మాజీ ఎంపీపీ సామినేని హరి ప్రసాద్,బంక మల్లయ్య, కోటి అనంత రాములు,గడ్డం వెంకటేశ్వర్లు,పడిశాల భద్రయ్య, మధుసూదన్ రావు, కేతిరెడ్డి రంగారెడ్డి, రెడ్డి మళ్ల సత్యనారాయణ రెడ్డి, కేతిరెడ్డి గోపిరెడ్డి, మోర్తాలా రవీందర్ రెడ్డి, పిల్లల మర్రి వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

## అంబరాన్ని అంటిన తీజ్ సంబరాలు

**నేలకొండపల్లి, జూలై 26 ప్రజా జ్యోతి:** మండలంలోని మంగాపురం తండా లో గురువారం తీణ్ సంబురాలు అంగరంగ వైభవంగా జరిగాయి. బంజారా, లంబాడి సంస్కృతిసాంప్రదాయానికి చాటి చెప్పే పండుగ సందర్భంగా అంబరాన్ని అంటేలా సంబురాలు చేశారు. మేళ తాళాలతో, డప్పు, వాయిద్యాలతో వేడుక గా చేశారు. తొమ్మిది రోజుల పాటు అత్యంత వైభవంగా జరుపుకున్నా రు. ము గింపు సందర్భంగా నృత్యాలు చేస్తూ సందడి చేశారు. మొక్కలు చెల్లించుకు న్నారు. ఈ కార్యక్రమంలో మత్స్యశాఖ పారిశ్రామిక సంఘం ఉపాధ్యక్షులు రాధాకృష్ణమూర్తి, గోబ్రియా నాయక్, సీతా నాయక్, గిరి నాయక్, గిల నాయక్, కోటేశ్వరావు, గ్రామ పెద్దలు మహిళలు యువతులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.



# వాతావరణంలో మార్పులు అక్కడక్కడ చిరు జల్లులు

♦ కరుణించిన వరుణుడు కాటేస్తున్న కరువు





**వేంసూర్ జూలై 26 ప్రజా జ్యోతి** మండల పరిధిలోని ఆదివారం అక్కడక్కడ చిరుజల్లులు మండలంలో కురిసాయి కనీసం పంటలు ఎండిపోకుండా ఉండేందుకు ఈ జల్లులు ఉపయోగపడ్డాయి మొత్తానికి వాతావరణంలో మార్పులు వచ్చాయి రైతు ఆశతో ఇంకా ఖరీఫ్ కోసం ఎదురుచూస్తూనే ఉన్నాడు ఇప్పటికే కాలం పూర్తవుతుంది ఇప్పుడు అడపాదడపా పడుతున్న జల్లులకు రైతు ఏం చేయాలో అర్థం కాని పరిస్థితిలో ఉన్నారు వ్యవసాయ అధికారులు ప్రత్యామ్నాయంగా వరి పంటలు వేయొద్దు ఆరుతరు పంటలు మాత్రమే వేయాలని చెప్పుకొచ్చారు మండలంలో మొత్తానికి వరి తప్ప ఏ పంటలు వేయని పరిస్థితి ఉండేది. ఖరీఫ్లో వరి మాత్రం వేస్తుంటారు అక్కడక్కడ మొక్కజొన్నలు వేస్తుంటారు మొత్తానికి రైతుల్లో కొంత మార్పు రావాలని అధికారులు సూచిస్తున్నారు వరి మీద ఆశలు ఎక్కువగా పెట్టుకోకూడదు నీరు ఎక్కువగా అవసరమయ్యే పంటలను ఆపేసి నీరు తక్కువగా తీసుకుని పంటలు అంటే ఆరుతరి పంటలు మాత్రమే వేయాలని రైతులకు సలహా అందిస్తున్నారు కానీ వరి మీద ఆశలు పెట్టుకున్న రైతు ఇంకా వరి వేయాలని ఆలోచనలోనే ఉన్నాడు కనీసం రైతు యొక్క ఆలోచనలైనా మార్చాలని పరిస్థితి వస్తుంది తక్కువ పెట్టుబడి ఎక్కువ దిగుబడి పంటలు తక్కువ నీటిని ఉపయోగించి ఎక్కువ దిగుబడి నుంచే పంటలు వేయటానికి ప్రయత్నం చేయవలసిందిగా అధికారులు రైతులకు సూచిస్తున్నారు మండలం మొత్తం రైతులు వరి మీద ఆశలు పెట్టుకున్నారు వేస్తే వరి లేకుండా అలా బీడీ ఉంచటం అలవాటుగా అయిపోయింది అధికారులకు సూచనలు తీసుకొని ఆరుతడి పంటలు వేస్తే రైతులు కరువు కొంత తీరే అవకాశం ఉంది మొత్తానికి ఆదివారం కురిసిన చిన్న చిన్న జల్లులు వేసుకున్న పంటలు చచ్చిపోకుండా కాపాడేందుకు ఉపయోగపడే కానీ ఇది పూర్తిగా కరువు తీర్చే వర్షం అయితే కాదు ఇంకా రైతు వర్షం కోసం ఎదురుచూస్తూనే ఉన్నాడు వరి వేసే ఆలోచనతో ఇంకా రైతులందరూ కూడా వర్షం కోసం ఎదురుచూస్తున్నాడు మరి ఈ ఖరీదు రైతును కాటేస్తుందో లేక కొంత మేరకు వర్షం కురిపించి రైతుల యొక్క ఆశలు పులకరించి చేస్తుందో చూడాలి

## కొప్పుల కుటుంబాన్ని పరామర్శించిన డాక్టర్ మట్టా



**సత్తుపల్లి జూలై26(ప్రజా జ్యోతి)** మండల పరిధిలోని బేతుపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు కొప్పుల చెన్నకేశవరావు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందినవారు. దశదినకర్మ ఆదివారం కావడంతో రాష్ట్ర సీనియర్ కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ వారి స్వగృహానికి వెళ్లి, ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి, ఘన నివాళులు అర్పించారు. మృతికి గల కారణాలు తెలుసుకొని కుటుంబ సభ్యులకు సంతాపం, సానుభూతి వ్యక్తం చేశారు. సంతాపం వ్యక్తం చేసిన వారిలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు గాదె చెన్నారావు, మాజీ సర్పంచ్ పాకలపాటి శ్రీనివాసరావు, వేణు, కాంగ్రెస్ నాయకులు,గ్రామస్తులు ఉన్నారు.

## ఆర్టీసీని ప్రభుత్వంలో పూర్తిగా విలీనం చేయాలి

♦ టీజీఎస్ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్



**సత్తుపల్లి జూలై25(ప్రజా జ్యోతి)** టీజీఎస్ ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ సత్తుపల్లి డిపో జనరల్ బాడీ సమావేశం ఆదివారం డిపోలో ఘనంగా నిర్వహించారు. డిపో అధ్యక్షులు రాంబాబు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి జి.ఎస్. నారాయణ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీజీఎస్ఆర్టీసీ)ని పూర్తిస్థాయిలో ప్రభుత్వంలో విలీనం చేసి, ఉద్యోగుల సమస్యలను శాశ్వతంగా పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఖమ్మం జిల్లా కార్యదర్శి పిల్లి రమేష్ మాట్లాడుతూ ప్రభుత్వం ఉద్యోగులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని కోరారు. 2017, 2021 పీఆర్సీలకు సంబంధించిన బకాయి అలవెన్సులను తక్షణమే ప్రకటించి చెల్లించాలని, కారుణ్య నియామకాల ద్వారా ఉద్యోగాల్లో చేరిన కార్మికులను రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు.అనంతరం యూనియన్ డిపో అడ్‌హాక్ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కొత్త కమిటీ సభ్యులు: గౌరవ అధ్యక్షులుగా దండు ఆదినారాయణ, అధ్యక్షుడు రాంబాబు, వర్కింగ్ ప్రెసిడెంట్ డి. కృష్ణ, చైర్మన్ చెన్నారావు, కార్యదర్శి ఎన్.ఆర్. కృష్ణ, మహిళా కార్యదర్శి జానకి, కోశాధికారి రవిలను ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో జిల్లా నాయకులు బాలరావు, రఘురాం,రాజేష్,రమాదేవి, మహేశ్వరి తదితరులు పాల్గొని ఉద్యోగుల సమస్యలు, సంస్థ అభివృద్ధిపై చర్చించారు. సమావేశం చివర్లో ఉద్యోగుల హక్కుల సాధన కోసం ఐక్యంగా పోరాటం కొనసాగించాలని నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమాలు యూనియన్ సభ్యులు ఉన్నారు.

## ఉప సర్పంచ్ ల సంఘం మండల అధ్యక్షులుగా పల్లా కొండలరావు



**బోనకల్, జూలై 26 (ప్రజా జ్యోతి):** బోనకల్ మండల ఉప సర్పంచ్ ల సంఘం అధ్యక్షులుగా పల్లా కొండలరావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం బోనకల్ లో జరిగిన సభలో చొప్పకట్లపాలెం ఉప సర్పంచ్ పల్లా కొండలరావు అధ్యక్షులుగా, ప్రధాన కార్యదర్శిగా అమిరేసి సీతయ్య (ముష్టికుంట్ల), వర్కింగ్ ప్రెసిడెంట్ గా కరివేద కనకారావు (నారాయణపురం), ఉపాధ్యక్షులుగా గంగధరి భూపతిరావు(జానకీపురం), ప్రచార కమిటీ కన్వీనర్ గా పెద్దప్రోలు రామారావు (పెద్దబీరవల్లి) ఎన్నికయ్యారు. ఈ సమావేశానికి మండల పరిధిలోని వివిధ గ్రామాల ఉప సర్పంచ్ లు హాజరయ్యారు. ఉప సర్పంచ్ లకు గౌరవ వేతనం ఇవ్వాలని, శిలాఫలకాలపై ఉప సర్పంచ్ ల పేర్లు పెట్టాలని, మండల జనరల్ బాడీలకు ఉప సర్పంచ్ లను ఆహ్వానించాలని, విడిసి లతో పాటు అన్ని తీర్మానాలపై ఉప సర్పంచ్ ల సంతకాలు ఉండాలని ఈమేరకు అన్ని మండలాల ఎంపిడీఓ, డిపిఓలకు వినతి పత్రాలు ఇవ్వాలని సమావేశంలో తీర్మానం చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ బంధు యేకయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీ బానోత్ చంద్రశేఖర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి , శ్రీధర్ సుధాకర్ , ఖమ్మం జిల్లా అధ్యక్షులు శ్రీ నాగిరెడ్డి సాంబ శివరావు, ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షులు పాల్గొన్నారు.

## గుమస్తాల సమస్యలు పరిష్కరించాలి

● సిఐటియు మండల కన్వీనర్ గుగులోతు నరేష్



**బోనకల్, జులై 26 (ప్రజాజ్యోతి):** గుమస్తాల సమస్యలు పరిష్కరించాలని సిఐటియు బోనకల్ మండల కన్వీనర్ గుగులోతు నరేష్ ప్రభుత్వాన్ని డిమాండ్. స్థానిక మండల సిఐటియు కార్యాలయంలో గుమస్తాల సంఘం నాయకులు రేణుతుల పుల్లయ్య అధ్యక్షతన ఆదివారం మహాసభ జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు మండల కన్వీనర్ గుగులోతు నరేష్ మాట్లాడుతూ... బోనకల్ మండలం లో ఉన్న గుమస్తాలు లా సమస్యలను పరిష్కరించాలని, గుమస్తాల సమస్యల కోసం పోరాటాల మార్గమని పిలుపునిచ్చారు. గుమస్తాలకు అదనపు సెలవులు ప్రకటించాలని, పెరిగిన ధరలకు అనుగుణంగా జీతం పెంచాలని , గుమస్తాలకు ప్రభుత్వం గుర్తింపు కార్డు ఇవ్వాలని, గుమస్తాలకు ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలని ఈ మహాసభలో వారి డిమాండ్లను తెలియజేశారు. అనంతరం నూతనంగా గుమస్తాల సంఘం మండల అధ్యక్షులుగా మల్లెబోయిన శేఖర్, కార్యదర్శిగా రేనేతుల పుల్లయ్య ,కోశాధికారిగా చాపలమడుగు శ్రీను, గౌరవాధ్యక్షులుగా గుగులోత్ నరేష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అనంతరం మరో 12 మందితో నూతన కమిటీను ఏర్పాటు చేశారు.

## సిద్ధినేని హేమలత కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే కూనంనేని

♦ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళి



**ఖమ్మం రూరల్ ప్రజా జ్యోతి :** ఖమ్మం రూరల్ మండలం గూడూరుపాడు గ్రామానికి చెందిన సీపీఐ రాష్ట్రసమితి సభ్యుడు సిద్ధినేని కర్ణకుమార్ తల్లి సిద్ధినేని హేమలత ఇటీవల మృతి చెందారు. ఆ సమయంలో వ్యక్తిగత, పార్టీ కార్యక్రమాల కారణంగా పరామర్శకు హాజరుకాలేకపోయిన సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ఆదివారం వారి నివాసానికి వెళ్లి వెళ్లి మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా మృతురాలి చిత్రపటానికి సీపీఐ జాతీయ సమితి సభ్యుడు భాగం హేమంతరావు, సీపీఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్, కొత్తగూడెం కార్పొరేషన్ మేయర్ మూడు గణేష్ తో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చి,పార్టీ తరఫున అన్ని వేళలా అండగా ఉంటామని భరోసా కల్పించారు.ఈ కార్యక్రమంలో సీపీఐ ఖమ్మం రూరల్ మండల కార్యదర్శి పుచ్చకాయల సుధాకర్, సిపిఐ గ్రామ మాజీ సర్పంచ్ బండి ఉపేందర్, సిపిఐ గ్రామ శాఖ కార్యదర్శి బండి సాయి, సహాయ కార్యదర్శి దాసరి పున్నయ్య, గ్రామ నాయకులు గోగినపల్లి రామ్మూర్తి, సిద్ధినేని బోసు, కర్ణం ఉపేందర్, పొడేటి అంజయ్య, భాస్కర్, హేమంత్, వెంకట నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

## అన్నప్రాసన వేడుకలో పాల్గొన్న బిఆర్ఎస్ నాయకులు



**చింతకాని జులై 26 ప్రజాజ్యోతి:** బిఆర్ఎస్ పార్టీ సీతంపేట గ్రామ శాఖ ఉపాధ్యక్షులు పోలూరి మోహన్ రావు – లక్ష్మి దంపతుల మనుమడు,చైతన్య – జావలి దంపతుల కుమారుడైన శ్రీరామ్ అన్నప్రాసన వేడుక ఈరోజు సీతంపేట గ్రామం లో అత్యంత వైభవంగా జరిగింది. ఈ శుభకార్యానికి బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు మరియు కార్యకర్తలు, గ్రామస్తులు హాజరై,చిన్నారి శ్రీరామ్‌కు తమ ఆశీస్సులు అందజేశారు.చిన్నారి ఆయురారోగ్యాలతో, సకల సంతోషలతో విలసిల్లాలని కోరుకుంటూ పోలూరి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు.చిన్నారి శ్రీరామ్‌కు బిఆర్ఎస్ కుటుంబం తరఫున అన్నప్రాసన శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పోలూరి ప్రభాకర్,నాయకులు పోలూరి కిరణ్,ఖమ్మం వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ నాగయ్య నారపోగు,రైతు కమిటీ బాద్యులు కాటమనేని మహేష్, నాయకులు ఆవుల పరశురామ్,వనం రాంప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## పాపటపల్లి గ్రామంలో ముదిరాజులు కులస్తుల, బోనాలు, వనభోజనాలు

♦ వర్షాలు కురవాలని మహిళలు బోనాలు





**రఘునాథపాలెం ప్రజాజ్యోతి** రఘునాథపాలెం మండలం పరిధిలోని పాపటపల్లి గ్రామంలో ముదిరాజుల సంఘం పెద్దల ఆధ్వర్యంలో బోనాలు,వన భోజనాలు ఆదివారం కార్యక్రమాన్ని నిర్వహించారు. వర్షాలు పడాలని కోరుతూ గ్రామాల్లో యువకులు, పెద్దలు కలిసి మహిళలు, బోనాలతో గ్రామ దేవతలకు భక్తిశ్రద్ధలతో మొక్కులు చెల్లించుకొని. అనంతరం బోనాలతో ర్యాలీ ఊరేగింపుగా గ్రామ శివారులోని కట్ట మైసమ్మ,పాండవుల గుట్ట ,ఆవరణలో ముదిరాజ్ కులస్తులందరూ కలిసి ఆనందంగా గడిపారు. కుటుంబ సభ్యులంతా సహపంక్తి భోజనం చేశారు. చిన్నారులు, మహిళలు ఆటపాటలతో ఆనందంగా గడిపారు. అనంతరం సంప్రదాయపరంగా పాండవుల స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా కుల పెద్దలు మాట్లాడుతూ.. చెట్ల కింద వంటలు వండి అందరూ కలిసి వనభోజనాలతో ఐక్యత, స్నేహ భావం తో అందరూ ప్రశాంతమైన వాతావరణం లో ఒకే చోట చేరి ప్రకృతిలో వంటలు చేసుకొని తినడం భోజనాలు చేయడం ఆనందంగా గడిపారని . ప్రతి ఒక్కరు కలిసికట్టుగా ఉండాలని అని అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు, కులస్తులు తదితరులు పాల్గొన్నారు.

## మైక్ సెట్ దాతను సన్మానించిన సర్పంచ్ బోగ్గుల గోవర్ధన్ రెడ్డి



**ఎర్రుపాలెం ప్రజా జ్యోతి** మండల పరిధిలోని వెంకటాపురం గ్రామంలోని శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయంలో తొలి ఏకాదశి సందర్భంగా నిర్వహించిన రామనామ ఏకాహం (24 గంటల నిరంతర భజన) కార్యక్రమం భక్తిశ్రద్ధలతో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా వెంకటాపురం భజన సమాజానికి వెల్వడం గ్రామ వాస్తవ్యులు, ప్రస్తుతం అమెరికా (యూఎస్ఏ)లో నివసిస్తున్న అడ్డగిరి కృష్ణారావు కుమారుడు అడ్డగిరి శివ రూ. 60,000 విలువైన మైక్ సెట్‌ను విరాళంగా అందజేశారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ బొగ్గుల గోవర్ధన్ రెడ్డి శివ ని శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎర్రుపాలెం మండల కాంగ్రెస్ అధ్యక్షులు బొగ్గుల శ్రీనివాస్ రెడ్డి ఎర్రుపాలెం మండల కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ సంఘం మండల అధ్యక్షులు కర్నాటి సుధాకర్ రెడ్డి రాజుపాలెం సొసైటీ అధ్యక్షులు వెన్నపూస కృష్ణారెడ్డి టీడీపీ ఎర్రుపాలెం మండల ఉపాధ్యక్షులు వేముల వెంకటేశ్వర్ రావు కళ్యాణం శ్రీనివాసరావు , దేశం సోమనాథ్ రెడ్డి భజన సమాజ సభ్యులు, భక్తులు మరియు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ వైద్యుల సంక్షేమాన్ని విస్మరించిన కాంగ్రెస్ ప్రభుత్వం

- ఎన్నికల్లో కాంగ్రెస్ ఇచ్చిన హామీలు నెరవేర్చాలి
- టిజివిఎస్ఎస్ రాష్ట్ర అధ్యక్షులు దాసరి నరేష్




**బోనకల్, జులై 26 (ప్రజా జ్యోతి):** గ్రామీణ వైద్యుల సంక్షేమాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం విస్మరించిందని, గ్రామీణ వైద్యులకు ఎన్నికల్లో కాంగ్రెస్ ఇచ్చిన హామీలను త్వరతగతిన నెరవేర్చాలని తెలంగాణ గ్రామీణ వైద్యుల సమానత్వ సంఘం రాష్ట్ర అధ్యక్షులు దాసరి నరేష్ డిమాండ్ చేశారు. మండలంలోని గ్రామీణ వైద్యుల శిక్షణ తరగతులను అదివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నాటి ఉమ్మడి ఆంధ్రప్ర దేశ్ ముఖ్యమంత్రి గ్రామీణ వైద్యులకు జీఓ 428 తీసుకువచ్చి గ్రామీణ వైద్యులకు శిక్షణ ఇచ్చారని అన్నారు. రద్దు చేసిన జీఓను పునరుద్ధరించి గ్రామీణ వైద్యులకు శిక్షణ ఇచ్చి కాంగ్రెస్ చిత్తశుద్ధి చాటుకోవాలని అన్నారు. ఎన్నికల సమయంలో గ్రామీణ వైద్యులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని అన్నారు. గ్రామీణ వైద్యులకు చట్టబద్ధ గుర్తింపు కల్పించాలని అన్నారు. ఆర్ఎంపీలపై జరుగుతున్న వేధింపులు, అక్రమ కేసులు, దాడులను పూర్తిగా నిలిపివేయాలని అన్నారు. గ్రామీణ వైద్యుల సంక్షేమానికి ప్రత్యేక విధానం రూపొందించి ప్రభుత్వంతో చర్చలు ప్రారంభించాలని కోరారు. గ్రామీణ ఆరోగ్య వ్యవస్థలో తగిన స్థానం కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాళ్లూరి నరసింహారావు, రాష్ట్ర అధికార ప్రతినిధి అన్నవరపు నాగేశ్వరరావు, రాష్ట్ర ఉపాధ్యక్షులు నారోపోగు వీరభద్రం, జిల్లా అధ్యక్షులు మద్రి నరేష్, జిల్లా ఉపాధ్యక్షులు చాపలమడుగు నాగేశ్వరరావు, జిల్లా గౌరవ అధ్యక్షులు శీలం బాలకృష్ణరెడ్డి, జిల్లా న్యాయ సలహాదారులు కాకాటి కరుణాకర్, జిల్లా సాంస్కృతిక అధ్యక్షులు తుప్పాతి శ్రీనివాస్, జిల్లా వర్కింగ్ ప్రసిడెంట్ మారుతి సంపత్, జిల్లా కార్యవర్గ సభ్యులు వీసంపల్లి నురేష్, మండల అధ్యక్షులు గుర్రం సురేష్, మండల ఉపాధ్యక్షులు మాతంగి రామ్ కిరణ్, ప్రధాన కార్యదర్శి బుట్టం వంశీ, కార్యవర్గ సభ్యులు మరీదు వినయ్, గౌరవ అధ్యక్షులు మణిరాజ్ కార్యవర్గ సభ్యులు గోపి, ఏనుపోగు డేవిడ్, ఆయా మండలాల నాయకులు బత్తుల రాజ్కుమార్, ఆర్వీబి చారీ, కోట నురేష్, చక్రి తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగం వైభవంగా తీజ్ వేడుకలు





**నేలకొండపల్లి, జులై 26 ప్రజా జ్యోతి:** మండలం లోని మంగాపురంతండా లో ఆదివారం తీజ్ పండుగ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ముగింపు వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. డీజే ఆటా, పాటలతో గిరిజన సాంప్రాదాయ వస్త్రాలతో నృత్యాలు చేశారు. మేళతాళాలతో డప్పు వాయిద్యాలతో ఘనంగా భారీ ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ .....గ్రామంలో, అక్కా చెల్లెలు ఆడబిడ్డలు అన్నదమ్ములు సంస్కృతి సాంప్రదాయాల పండగ గతంలో లేని విధంగా ఎంతో ఆనందంగా ముగింపు సందర్భంగా దేవాలయంలో మొక్కులు చెల్లించుకున్నారు. పంచాయతీ సర్పంచ్ ధీరావత్ ఆశోకరాణి–ధీరావత్ రాధాకృష్ణమూర్తి దంపతులు అమ్మవారికి వస్త్రాలు సమర్పించి, మొక్కులు చెల్లించగానే..అదే సమయంలో వర్షం పడటంతో గిరిజనుల సంబురాలు అంబరాన్నింటాయి. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు గోబ్రియా 'నాయక్, ధీరావత్ రాధాకృష్ణమూర్తి, సీతా నాయక్, గిరి నాయక్, గిల నాయక్, కోటేశ్వరరావు, మహిళలు, యువత పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## క్విట్ ఇండియా స్ఫూర్తితో జైలు బరో కార్యక్రమం



**ఎర్రుపాలెం ప్రజా జ్యోతి** బ్రిటిష్ పాలకులను భారతదేశం నుండి ఆనాడు తరిమి కొట్టడానికి ఆగస్టు 9న క్విట్ ఇండియా ఉద్యమాన్ని చేపడితే ఈనాడు మోడీని గద్దె దించడానికి క్విట్ ఇండియా స్ఫూర్తితో అగస్టు నెల పదవ తారీకు ఆదివారం జైలు బరో కార్యక్రమాన్ని ప్రజాసంఘాల ఆధ్వర్యంలో చేపడుతున్నట్లు రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు,ఎర్రా శ్రీకాంత్ పేర్కొన్నారు. అమెరికా – భారత్ వ్యవసాయ వాణిజ్య ఒప్పందాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో మండల పరిధిలోని భీమవరం గ్రామంలో గల సిపిఎం పార్టీ కార్యాలయం వద్దకు ర్యాలీగా వెళ్లి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దిష్టిబొమ్మను దహనం చేసి నిరసన వ్యక్తపరిచారు.భారత ప్రభుత్వం అమెరికా యూరోపియన్ యూనియన్ యునైటెడ్ కింగ్డమ్ న్యూజిలాండ్ తదితర దేశాలతో కుదురుచుకుంటున్న స్వేచ్ఛ వాణిజ్య ఒప్పందాలను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. విదేశాల నుండి మొక్కజొన్న,పత్తి, పాలు,మాంసాహారాలు తదితర వాటిని భారత దేశం దిగుమతి చేసుకుంటే ఇక్కడ వ్యవసాయం చేస్తున్న రైతులు, వ్యవసాయ రంగం భారీగా నష్టపోతుందని అన్నారు. స్వేచ్ఛ వాణిజ్య ఒప్పందాల వలన భారత వ్యవసాయం, గ్రామీణ ఆర్థిక వ్యవస్థ, వ్యవసాయ కార్మికులు, పాడి పరిశ్రమ,చిన్న, సన్నకారు రైతులు, సూక్ష్మ,చిన్న మధ్య తరహా పరిశ్రమలు, దేశహార భద్రతకు తీవ్ర ముప్పుగా మారతాయని వారు ఆందోళన చెందారు. భారీ సబ్సిడీలు పొందిన విదేశీ వ్యవసాయ ఉత్పత్తులు భారత్ మార్కెట్ ను ఆక్రమించడం వలన దేశీయ పంటలకు గిట్టుబాటు ధరలు పడిపోతాయని అన్నారు.రైతుల జీవనోపాధి దెబ్బ తినడం విత్తనాలపై బహుళ జాతి కంపెనీల గుత్తాధిపత్యం పెరగటం నిరుద్యోగం అధికమవుడం లాంటి పరిణామాలకు స్వేచ్ఛ వాణిజ్య ఒప్పందాలు దారితీస్తాయని విమర్శించారు.రైతు వ్యతిరేక దేశ ప్రయోజనాలకు విరుద్ధమైన అన్ని స్వేచ్ఛ వాణిజ్య ఒప్పందాలను పూర్తిగా రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యపరిచే కుట్రలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం 60 శాతం నిధులు కేటాయిస్తే కేంద్ర ప్రభుత్వం 40% నిధులు మంజూరు చేస్తుందని తెలిపారు. వాణిజ్య ఒప్పందాల వలన పత్తి రేటు కారు చౌకగా అమ్ముకోవాల్సి వస్తుందని విదేశీ పత్తిని సూరత్ తదితరచోట్ల బట్టలు మిల్లులకు దిగుమతి చేస్తున్నారని అన్నారు. 49 కార్మికుల చట్టాలను తొలగించి నాలుగు లేబర్ కోడ్ లను తీసుకొని వచ్చి కార్మికుల శ్రమను దోపిడీకి తెరలేపుతున్నారని అన్నారు. పెట్టుబడిదారులకు ఊడిగం చేస్తున్న మోడీ ప్రభుత్వం పెట్టుబడిదారులకు అనుకూలంగా ఆదివారం సెలవులు లేకుండా చేసేందుకు ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన ఏ హామీని కాంగ్రెస్ ప్రభుత్వం అమలుపరచలేదని విమర్శించారు. విద్యుత్ సంస్కరణల పేరుతో డిస్కములకు లాభాలు చేకూర్చేందుకు కుట్రలు పన్నుతున్నారని అన్నారు.రైతుల బోర్లకు కరెంటు స్మార్ట్ మీటర్లు బిగించేందుకు ప్రయత్నం చేస్తుందని అన్నారు. పేదవారికి 200 యూనిట్ల ఉచిత కరెంటును ఎత్తివేసేందుకు పథకాలు వేస్తున్నారని అన్నారు. ఆగస్టు నెల పదవ తారీఖున జరగనున్న జైలు బరో కార్యక్రమంలో అన్ని ప్రజా సంఘాలు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు దివ్వెల వీరయ్య, మండల కార్యదర్శి మద్దాల ప్రభాకర్ రావు, నల్లమోతు హనుమంతరావు, ఆంగోతు వెంకటేశ్వర్లు, షేక్ లాలా, మేడగాని తిరుపతిరావు,కూడెల్లి నాగేశ్వరరావు, చిత్తారు కిషోర్, దివ్వెల వీరాంజనేయులు, గోధుమ వెంకటేశ్వరరావు, మందడపు ప్రభాకర్, బేతి శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.